విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, ఏప్రిల్ 2024

ఉత్తమ విద్య బోధన... అత్యుత్తమ ఫలితాలు సాధ్యం

- నియోజకవర్గ టాపర్‌గా మదర్ మోడల్ పాఠశాల
- క్రమశిక్షణతో కలిగిన విద్యాబోధన పాఠశాల ప్రత్యేకత
- విద్యార్థుల నైపుణ్యం వెలికి తీయడమే యాజమాన్యం లక్ష్యం

విశాలాంధ్ర-అవుకు: అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే క్రమ శిక్షణ కలిగిన విద్యాబోధనతో మదర్ మోడల్ పాఠశాల పదవ తరగతి ఫలితాలలో నియోజకవర్గ టాపర్ గా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో మదర్ మోడల్ పాఠశాలకు చెందినమృదుల 595 మార్కులతో నియోజకవర్గ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాలలో 87 మంది విద్యార్థులు పది తరగతి పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణతతో 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలో దాదాపు 20 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మదర్ మోడల్ పాఠశాల ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలతో విరాజిల్లుతోంది. 2004వ సంవత్సరంలో 180 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల నేడు దాదాపు 1200 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను సైతం విశేషంగా ఆకర్షిస్తోంది. పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు స్వయంగా విద్యావేత్త కావడంతో పాఠశాల పురోగతికి కారణమైంది. పాఠశాల డైరెక్టర్ రామసుబ్బమ్మ పట్టభద్రురాలు కావడం, ప్రిన్సిపల్ రాయస మురళీమోహన్ ఎంఏ,బీఈడీ కావడం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు సులభతరమైన తరహాలో విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తున్నారు. 12సార్లు పది తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు రెండుసార్లు నియోజకవర్గ టాపర్ గా, ఐదు సార్లు మండల టాపర్‌గా పాఠశాల నిలిచింది. జిల్లా స్థాయికి ఏమాత్రం తగ్గకుండా గ్రామీణ స్థాయిలో రెండు పర్యాయాలు సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించి అవుకు, కొలిమిగుండ్ల,సంజామల మండలాలకు చెందిన విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు రప్పించి పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. విద్యార్థుల మానసికోల్లాసానికి స్పోర్ట్స్, గేమ్స్‌లను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విదేశాల్లో నిర్వహించే పోటీలకు సైతం పాఠశాల విద్యార్థులను సమాయత్నం చేస్తూ విద్యార్థుల ప్రతిభ ఏ రూపంలో ఉన్న దాన్ని వెలికితీసి ఆవిద్యార్థిని నిష్ణాతునుగా తయారు చేయడంలో పాఠశాల భాగస్వామ్యం మరువలేనిది. ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచంలో సాంకేతిక ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులకు మదర్ మోడల్ పాఠశాలనే అవుకు మండలంలో దిక్సూచిగా మారిందని అనడంలో ఇలాంటి అతిశయోక్తి లేదు. పాఠశాలలో నిర్వహించే స్కూల్‌డేలో ఎందరో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మేధావులు పాఠశాల ఘనతను చాటిచెబుతున్నారంటే పాఠశాల విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. మండలంలో విద్యా కుసుమాలను భావితరాలకు అందిస్తూ ఆదర్శంగా నిలిచే పాఠశాలల్లో మదర్ మోడల్ పాఠశాల ముందు వరుసలో ఉంటుంది.

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన

కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు

ప్రతిసంవత్సరం ప్రారంభం నుండే పది విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించడం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన.. విద్యార్థుల అనుమానాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయడం, సబ్జెక్టులో వీక్‌గా ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక క్లాసులు తీసుకోవడం సాంకేతిక పరిజ్ఞానంతో ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన చేయడంతో అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారు.

ఉపాధ్యాయుల సూచనలే- విద్యార్థిని తేజస్వి

పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించడానికి ఉపాధ్యాయుల విద్యా బోధన సూచనలు, సలహాలే కారణం. వారి ప్రత్యేక శిక్షణ ఏరోజు అనుమానాలు ఆ రోజే ఉపాధ్యాయులచే నివృత్తి చేసుకోవడం.

రోజువారి పరీక్షల ద్వారానే సాధ్యం-విద్యార్థిని లిఖిత

రోజువారి పరీక్షలు ద్వారా 590 మార్కులుసాధించడానికి దోహదపడ్డాయి. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా అభ్యసించడం, ఇచ్చిన ఇంటి పని పూర్తి చేయడం, ప్రతి పాఠ్యాంశంలో రోజువారి పరీక్షలు రాయడం.

కుందూకు నీరొచ్చిందోచ్...!

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: కుందూనదిలో నెల రోజులుగా నీరు పూర్తిగా అడగంటిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. తాగునీరు, ఇంటి అవసరాలు, పశువులకు నీరు లేక నదితీరం వెంటఉన్న 14 గ్రామాల ప్రజలు అల్లాడిపోయారు. ఎండలు తీవ్రం కావడంతో బోర్ల నుండి నీటి ఊట తక్కువ అయింది. ఆయాగ్రామాల ప్రజలు తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు రెండు రోజుల క్రితం అవుకు రిజర్వాయర్ నుండి కుందూ నదికి నీటిని విడుదల చేశారు. దీంతో మంగళవారం కుందూ నదికి నీరు చేరుకోవడంతో మరికొన్ని రోజుల వరకు ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయి. అంటూ ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నేడే కోట్ల నామినేషన్ -ఆశీస్సులు అందించిన కేఈ దంపతులు

విశాలాంధ్ర-డోన్: డోన్ శాసన సభా స్థానానికి బీజేపీ, జనసేన పార్టీల మద్దతు టీడీపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. టీడీపీ కార్యాలయం నుంచి నిరాడంబరంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు. కోట్ల నామినేషన్ కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని ప్రార్థనా మందిరాలలో దేవుడికి ప్రత్యేక పూజలు చేయాలని ఆయన అభిమానులను కోరారు. కాగా మరో నాలుగు, అయిదు రోజుల్లో డోన్ నియోజకవర్గంలో ప్రచారం చెయ్యడానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో భారీ ప్రచార సభ నిర్వహించనున్నట్లు కోట్ల పేర్కొన్నారు. ఆ సందర్భంలో అందరం కలుద్దామని స్పష్టం చేశారు. నామినేషన్ కార్యక్రమానికి రావాలని ఉత్సాహం ఉన్నవారు స్వచ్ఛందంగా రావాలని పిలుపు నిచ్చారు. కాగా కోట్ల నామినేషన్ వేస్తున్న సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దంపతులు మంగళవారం కోట్ల స్వగృహానికి వచ్చి ఆయనను ఆశీర్వదించారు. విజయం సాధిస్తారని భయం లేదని భరోసా ఇచ్చారు. తన నామినేషన్ కార్యక్రమానికి రావాలని కోట్ల కేఈ కృష్ణమూర్తిని ఆహ్వానించారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది.వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడమే గాక రుచిత అనే విద్యార్థికి 589, పుష్పక్ 586, భార్గవి 583, 500 పైగా 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ దీప తెలిపారు. ఈ సందర్భంగా పది ఫలితాలు సాధించిన విద్యార్థులను ఏజీఎం సురేష్, ఆర్ఐ చౌదరి, కో-ఆర్డినేటర్ రమణ, అకాడమిక్ డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

కమనీయం కంబగిరి స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - అవుకు : ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీ లక్ష్మీకంబగిరి స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మంగళవారం స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు వేకువజామునే శ్రీ కంబగిరిస్వామి, లక్ష్మీదేవి, సద్దలక్ష్మిల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితులు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పెద్దఎత్తున భక్తులు రావడంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రాంగణంలో ఉచిత మజ్జిగ కేంద్రాలు, మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. కళ్యాణమహోత్సవంలో ఎస్సై కిరణ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి జగన్, రఫీ

విశాలాంధ్ర-నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెపేట 5వ వార్డులోని సీనియర్ రాజకీయ నాయకులు జగన్, రఫీ మరియు అతని తమ్ముళ్లు అన్వర్, హమీద్‌భాష, చిన్న హమీద్, భాష, రఫీ, ముత్తు, ఖాజా తదితరులు మంగళవారం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.అదేవిధంగా ఐదోవార్డుకు చెందిన ఎల్ఐసి మహబూబ్‌బాషా, జాకీర్‌బాషా, షారూక్‌లు మర్యాద పూర్వకంగా సిద్ధార్థరెడ్డిని కలిశారు. ఈసందర్భంగా జగన్,రఫీ మాట్లాడుతూ ఏపీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నందికొట్కూరు పట్టణం అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఎలక్షన్లలో వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం పట్టణంలో మా వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు

విశాలాంధ్ర - నంద్యాల : గడివేముల మండల పరిధి లోని దుర్వేసిలో ఎన్నికల ప్రచారముగించుకొని ఇంటికి వెళుతున్న దళిత టీడీపీ నాయకులు పెరుమాళ్ళ చంద్రశేఖర్ పై అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సాయికుమార్ రెడ్డి దాడి చేసి తీవ్రంగా కొట్టడం అన్యాయమని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న పెరుమాళ్ళ చంద్రశేఖర్ ను బైరెడ్డి శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందన్నారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్‌ను వైసీపీ ప్రభుత్వం వేధించి కొట్టిచంపారని, వైసీపీ ఎంఎల్సి అక్రమాలు బయటపెడతాడన్న భయంతో దళిత కారు డ్రైవర్ ను చంపి ఇంటికి శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జగన్ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన దళిత యువకుడిని పోలీస్ స్టేషన్ లోనే చిత్రహింసలు పెట్టి శిరోముండనం చేసిన చరిత్ర జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వెంటనే దళిత చంద్రశేఖర్ పై దాడి చేసిన సాయికుమార్ రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గడివేముల ఎస్ఐ ని బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం



విశాలాంధ్ర-చాగలమర్రి: మండలం లోని మద్దూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి కార్యకర్త చంద్రశేఖర్ (63), అదే గ్రామానికి చెందిన మూడేళ్ళ చిన్నారి నిస్సీ అనారోగ్యంతో మంగళవారం మృతి చెం దారు. విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి గ్రామానికి చేరుకొని మృత దేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి,మృతుల కుటుంబాల కు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.హుస్సేన్ భాష నామినేషన్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్‌భాష నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జంగిటీ లక్ష్మీ నరసింహ హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కోలాహలంతో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్లారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ బాషా నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జె%శీ%గిటి లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి మరియు కేంద్రాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎక్కడ చూసినా నియంత పాలన సాగుతుందన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారెంటీలను మరియు కేంద్రంలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంలోనీ ఒక మహిళకు ప్రతినెల 8,333 రూపాయలు ఇస్తుందన్నారు. ప్రతి రైతుకు 2 లక్షల వరకు రుణమాఫీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 25 వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందన్నారు. అలాగే రైతు న్యాయం, ఉచిత విద్య కార్యక్రమాలతో పాటు రాష్ట్రానికి 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా గ్యారెంటీ ఇస్తుందన్నారు. అలాగే ప్రతి పేదవాడు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, వృద్ధులకు వితంతువులకు 4వేల రూపాయలు.. వికలాంగులకు 6 వేల రూపాయలు ఇస్తుందన్నారు. వచ్చేనెల 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది నేరెళ్ల మురళీమోహన్ , స్టేట్ మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్ , వెస్లీ, చాంద్ బాషా, పాశం వెంకటనరసింహుడు, పీసీసీ డెలిగేట్ చాకలి పుల్లయ్య, డీసీసీ కార్యదర్శి సంజీవ కుమార్, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, శ్రీనివాసులు, దస్తగిరి, మహబూబ్ బాష, నజీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి వీడుతున్న నాయకులు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలోని ఆయా గ్రామ వైసిపి నాయకులు వరుసగా ఆ పార్టీకి గుడ్ బై చెపుతుండడంతో నేతల్లో కలవరం నెలకొంది.ఎప్పుడు ఏ గ్రామ నాయకుడు నాయకత్వానికి ఝలక్ ఇస్తూ పార్టీ మారుతాడో అంతు పట్టకుండా ఉన్నది. కొందరు గ్రామ నాయకులు ప్రచారంలో పాల్గొంటూనే రాత్రికి రాత్రే పార్టీ కండువాలు మారుస్తున్నారు. ఇటీవల వరుస పెట్టి ఆయా గ్రామ వైసిపి నాయకులు పార్టీని వీడుతూ తమ క్యాడర్ తో సైకిల్ ఎక్కేస్తున్నారు. భారీ సంఖ్యలో టిడిపి తీర్థం పుచ్చుకుంటడంతో ఆ పార్టీలో ఎక్కడలేని జోష్ నెలకొంది. నిన్నటి వరకు వెన్నంటి ఉన్నవారే నాయకులే అసంతృప్తి వ్యక్తం చేస్తూ వందలాది కుటుంబాలతోకలిసి వసుపు కండువాలు కప్పుకుంటున్నారు. దీంతో మండల వైసీపీలో నైరాశ్యం నెలకొనగా టిడిపిలో మాత్రం మంచి జోష్ కనబడుతున్నది. వైసిపి గ్రామ నాయకులు ఒక్కొక్కరుగా జారుకుంటుండడంతో మండలంలో వైసిపి పట్టు సడలుతుందేమోనన్న చర్చలు జోరందుకున్నాయి. మొన్నటి వరకు గ్రామాల ప్రజలే నేరుగా టిడిపిలో చేరుతుండగా ఇటీవల మాత్రం గ్రామ నాయకులే సైకిల్ బాట పడుతున్నారు. గ్రామాలలో వైసిపికి బహు నాయకత్వం ఉండడంతో తమకు సరైన గుర్తింపు లేదనికొందరు పార్టీ మారుతున్నవైసిపికి వచ్చే నష్టమేమీ లేదన్న వాదనలు కూడా వినపడుతున్నాయి.చేరికలతో ఎంతో కొంత నష్టం తప్పదని నాయకులు లోలోన ఆందోళన చెందుతున్నారు. వైసిపి ఆవిర్భావం నుండి ప్రతి ఎన్నికల్లో ఆ పార్టీ హవానే కొనసాగిన ఇటీవల మండల వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ చేరికలు, మార్పులతో ముఖచిత్రం మాత్రం మారుతుందనే చెప్పవచ్చు.

నామినేషన్ దాఖలు చేసిన శిల్పా రవి చంద్రకిషోర్‌రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : మరోమారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి సమక్షంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్, వైసిపి నాయకులు మల్లికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మిద్దె శివరాం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, అడ్వకేట్ రామచంద్రారెడ్డి, నెరవాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్ప రవిచంద్ర కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయేది జగనన్న రాజ్యం, రాబోయేది రాజన్న రాజ్యమని రెండవసారి ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి పదవిని అధిష్ఠించబోతున్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పూర్తి విశ్వాసంతో నంద్యాలలో మరోసారి వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరవేస్తానని, అందులో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వైయస్ జగన్ ఆశీర్వాదంతో అలాగే వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరి ఆశీర్వాదంతో నంద్యాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నంద్యాల ప్రజలందరూ తనను సొంత బిడ్డల ఆశీర్వదించి 2019లో ఎమ్మెల్యేగా గెలిపించారని, రెండవసారి తనను ఆశీర్వదించేందుకు నామినేషన్ వేసేందుకు వెళ్తుండగా నంద్యాల ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ ఒక కుటుంబంలా కలసి వచ్చి నిండు మనసుతో ఆశీర్వదించడానికి తరలి వచ్చారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ మరోసారి తనకు అవకాశం కల్పిస్తారన్న పూర్తి విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో నూటికి నూరు శాతం నంద్యాల నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు తన శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని భరోసానిచ్చారు.

నందికొట్కూరులో నాలుగు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నియోజవర్గ ఎస్సీ అసెంబ్లీ స్థానానికి మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 4 నామినేషన్‌లు వేయడం జరిగింది. నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన బోరెల్లి వెంకటరమణ జై భారత్ నేషనల్ పార్టీ తరఫున నామినేషన్ వేశారు. అదేవిధంగా పగిడాల మండలం ముచ్చుమరి గ్రామానికి చెందిన కాటం వెంకటరమణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. కొత్తపల్లి మండలం ఎం లింగాపురం గ్రామానికి చెందిన చిమ్మె వెంకటరమణ భారత్ చైతన్య యువజన పార్టీ తరఫున నామినేషన్ వేశారు. వెలుగోడు మండలం రేగడ గూడూరు గ్రామానికి చెందిన షాబోలు లింకన్ రాజు సోషల్ డెమొక్రసీ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున నామినేషన్ దాఖలు చేశారు. వీరందరూ వారి వారి పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మిరియాల దాసుకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

నియోజకవర్గంలో శిల్పా చక్రపాడి రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : నియోజకవర్గంలోని శ్రీశైలం, సుండిపెంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముగించుకుని మంగళవారం ఆత్మకూరు మండలం నల్లమల అటవీ సమీపాన ఉన్న నాగులూటి గూడెం , బైర్లూటి చెంచుగూడెంలలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది.. నల్లమల చెంచులు శిల్పా చక్రపాణి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అన్యాక్రాంతమైన చెంచుల భూములకు రక్షణ కల్పించి వారికి భూ పట్టాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించిన శిల్పా చక్రపాడి రెడ్డి ని తమ ఆరాధ్య దైవంగా భావిస్తూ చెంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దప్పు చప్పుల్ల మధ్య చిందులు వేస్తూ చెంచుల నృత్య న్ని ప్రదర్శిస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచుల జీవన స్థితిగతులపై ఎన్నోసార్లు అసెంబ్లీలో మాట్లాడానని చెంచు జాతి అంతరించి పోకూడదని తన తపన అన్నారు రాష్ట్రంలో ఏ నాయకుడు కూడా చెంచుల జీవితాలను పట్టించుకోలేదని అన్నారు. అందుకోసం అటవీశాఖ నిబంధనలతో..అన్యాక్రాంతమైపోయిన చెంచుల ఆర్ ఓ ఎఫ్ ఆర్ ల్యాండ్ లకు పట్టాలి ఇప్పించి వారికి చెందేటట్లు చేయడమే కాకుండా రైతు భరోసా అందేలా కృషి చేశానని తెలిపారు అలాగే ఆర్డిటి సంస్థ ద్వారా బైర్లూటి గూడెంలో 110 ఇల్లు . అలాగే నాగటూటి గూడెంలో 100 ఇళ్లు కట్టించేందుకు కృషి చేశానని తెలిపారు. చెంచుల జీవనాధారమైన అటవీ ఫలసేకరణకు అడ్డంకులు సృష్టించిన అటవీ అధికారులపై ఎన్నోసార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి అడ్డంకులు తొలగించానని తెలిపారు అటవీ సమీపాన ఉన్న చెంచులు స్వేచ్ఛగా జీవించడమే తన ధ్యేయమని వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి తనను గెలిపించాలని చెంచులకు అభ్యర్థించారు.

నంద్యాల పార్లమెంట్ బరిలో మరోసారి యువనేత

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నంద్యాల పార్లమెంట్ బరిలో మరోసారి యువనేత నిలిచారు. గత 2019 ఎన్నికల్లో ఆ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచి, నత్తా చాటిన విద్యార్థి సంఘ నాయకుడు, ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన జీలక్ష్మీ నరసింహకు ఆ పార్టీ అధిష్టానం మరోసారి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించింది. కాంగ్రెస్ పార్టీ తరపున నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా ఆయన మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. బుధవారం మరోసెట్ నామినేషన్ పత్రాలు ఆయన దాఖలు చేయనున్నారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి జి.లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాన్యుల పార్టీ అని, సమాజంలో అన్నివర్గాల శ్రేయస్సుకు పాటుపడేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనన్నారు. వైసీపీ ఏపికి చేసిందేదీ లేదన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. కూటమి అభ్యర్థులతో ప్రజలకు ఒనగూరే ప్రయోజనమేదీ ఉండదన్నారు. ప్రజాసేవలో మమేకమయ్యేది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన చెప్పారు. తనను ఆశీర్వదించి, ఆదరించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మీ అభ్యర్థిగా గెలిపిస్తే నంద్యాల పార్లమెంట్ పరిధిలో స్థానికుల సమస్యల పరిష్కారంతో పాటు, నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఆయన చెప్పారు.

ప్రకాష్ రెడ్డిని సత్కరిస్తున్న బ్రాహ్మణులు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయు శుభ సందర్భంగా డోన్ బ్రాహ్మణులకు రామాలయం నందు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డోన్ బ్రాహ్మణ అర్చక పురోహితులు కల్లే శేషావలి శర్మ, ప్రకాష్‌శర్మలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కోట్ల ఘన విజయం సాధించాలని ఆశీర్వదించారు.ఆయన విజయానికి తమ వంతు కృషి చేస్తామని బ్రాహ్మణులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాచర్ల నంద్యాల శంకర శర్మ, అనిల్,రాజేష్ ఎం. భాస్కర శర్మ, వెంకటసాయి ప్రణీత్ శర్మ, శివాలయం రాము శర్మ దంపతులు, రామాలయం సుధాకర్ శర్మ దంపతులతో పాటు కోట్ల రాఘవేంద్రరెడ్డి ఓబులాపురం శేషిరెడ్డి, బైసాని రాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్ పాల్గొన్నారు. దాదాపు 30 కుటుంబాల బ్రాహ్మణ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని యం.యం ఫంక్షన్ హాల్ నందు శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి అధ్వర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర శాసన మండలి మాజీ చైర్మన్ అహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్సీ శ్రీ ఇక్బాల్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహమ్మద్, నంద్యాల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు జెట్టీ వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి, శ్రీరాములు, అరుణ్ కుమార్, కొండలరావు, యువ నాయకులు జనసేనపార్టీ నాయకులు, మైనార్టీ ముఖ్య నేతలు, శ్రీశైలం నియోజకవర్గ ముస్లిం, సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

జగన్ ను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు మాండ్ర

విశాలాంధ్ర-నందికొట్కూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నమ్మేస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని టీడీపీ నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం నందికొట్కూరులో శంఖారావం కార్యక్రమంలో భాగంగా 25వ వార్డులో వార్డు ఇన్చార్జి గని, క్లస్టర్‌ఇంచార్జి ముర్తుజావలి ఆధ్వర్యంలో మాండ్ర ఇంటింటికి వెళ్లి టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి తరలించడం జరిగింది. అదేవిధంగా నందికొట్కూరు టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్యకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండం రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మునాఫ్, లాయర్ జాకీర్, సాదీ చాంద్, సత్తార్, వహీద్, డాక్టర్ నాగ శేషులు, షాలు, అయ్యన్న, పటాన్ కాజా, జావిద్, వెంకటేష్, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కూటమి అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించండి...!

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్యను గెలిపించుకుందామని సీపీఐ మండల కార్య దర్శి డి.రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండలంలోని పుచ్చకాయల మాడ, రామచంద్రాపురం, పెండ్లిమాన్ తాండాలలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీని పత్తికొండ నియోజకవర్గాన్ని విస్మరించాయన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను చట్టసభలకు పంపిస్తే పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. రామచంద్రయ్య కంకికొడవలి గుర్తుకు, రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈప్రచార కార్యక్రమంలో సీపీఐ నాయకులు రవి కుమార్, ఆనంద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ పాల్గొన్నారు.

సాదాసీదాగా నామినేషన్ వేసిన భరత్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి టీజీభరత్ మంగళ వారం సాదాసీదాగా ఎన్నికల రిటర్నింగ్ అధి కారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కిఅందజేశారు. తనకుటుంబ సభ్యులతో కలసి వాహనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కా ర్యాలయంకు చేరుకున్న ఆయన నామినేషన్ పత్రాలు అందజేసిన అనంతరం తన వాహ నంలో నేరుగా ఇంటికి వెళ్లిపోయారు. కార్య క్రమంలో ఆయన తండ్రి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెత్తందార్ల సింహ స్వప్నం కామ్రేడ్ బండమీద వెంకటేశ్వర్లు-సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర ఆస్పరి : బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు, పేద ప్రజల నాయ కుడు, ఎర్రజెండా ముద్దుబిడ్డ, పెత్తందార్ల సింహస్వప్నం స్వర్గీ య కామ్రేడ్ పుప్పాలదొడ్డి బం డమీద వెంకటేశ్వర్లు అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోనే పుప్పాల దొడ్డి గ్రామంలో బండమీద వెంకటేశ్వర్లు 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు.ముందుగా గ్రామంలోనే మారెమ్మ దేవాలయం నుం డి గ్రామ పురవీధులగుండా వెంకటేశ్వర్లు స్తూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం వెంకటేశ్వర్లు స్తూపం వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు కామ్రేడ్ వెంకటేశ్వర్లు అమర్ రహే.. అమరుల ఆశ యాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీ ఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీపీఐ జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడు తూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండా చేతపట్టి మార్క్సిజం, లెనినిజం ను ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి వారికి అండ గా ఉండి కమ్యూనిస్టు పార్టీ జెండాను ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి కామ్రేడ్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆనాటి కాలంలో భూస్వా మ్య, పెత్తందారులకు వ్యతిరేకంగా అంటరానితనం, వెట్టి చాకి రి నుండి ప్రజల విము క్తి కోసం ముందుండి పోరాటం కొన సాగించారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో చదువుల రామ య్య నాయకత్వంలో కారుమంచి పీర్కా గ్రామాల్లో పెద్ద ఎత్తున పోరాడి అనేక గ్రా మాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ బండమీద వెంకటేశ్వర్లకే దక్కిందన్నారు. గ్రామాల్లో కమ్యూ నిస్టు పార్టీ బలపడితే తమ ఆటలు సాగవు అని గ్రహించిన భూ స్వామ్య పెత్తందారులు 1984 ఏప్రిల్ 23వతేదీన కామ్రేడ్ బండమీద వెంకటేశ్వర్లను అత్యంత క్రూరంగా హతమార్చడం జరిగిందన్నారు. అయితే నేడు గ్రామాలలో వెంకటేశ్వర్లు లాంటి వ్యక్తులు వందలు, వేలల్లో పుట్టుకు రావడం జరిగిందన్నారు. గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేసి దేశంలో రాష్ట్రంలో నేటి పాలక ప్రభుత్వాలు అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టి త్వ రలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపిని వైసీపీని ఓడించాలన్నారు. నేటి యువత అమరుల ఆశయాలను కొనసాగించినప్పుడే వెంకటేశ్వర్లకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు.ఈకార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్వకేట్ సురేంద్ర కుమార్, సిపిఐ మండల నాయకులు రంగన్న, నరసప్ప, వీరేష, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ముద్దు రంగన్న, శ్రీని వాసులు ఎల్లప్ప, ఆంజనేయ, లక్ష్మన్న, రామిరెడ్డి, రం గన్న, రాగులయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, రంగప్ప, సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్, జస్వంత్, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కోసిగి: కాంగ్రెస్‌పార్టీతోనే దే శాభివృద్ధి సాధ్యమని కర్నూలు పార్లమెం టు అభ్యర్థి రాంపు ల్లయ్యయాదవ్, మం త్రాలయం అసెంబ్లీ అభ్యర్థి మురళి కృష్ణం రాజు దొరలన్నారు. మంగళవారం స్థానిక దొరల నివాసములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో దేశం ఆర్థికంగా పూర్తిగా వెనక బడిందని, ఏమిఅభివృద్ధి జరగలేదని కేవలం మతం పేరుతో ఓట్లు అడు గు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి దేశంలో బిజెపి ప్రభు త్వం వస్తే రాజ్యాంగం పూర్తిగా కనుమరుగై బిజెపి పాలనలో దేశం మొత్తం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య బ ద్ధంగా ఎన్నికైన బిజెపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో టీడీపీకి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, తమ స్వార్థ స్వలాభం కోసం బిజెపితో తెలుగుదేశం పార్టీ బిజెపితో చే యి కలిపిందన్నారు. రాష్ట్ర,దేశ ప్రజలు మీఅమూల్యమైన ఓట్లను కాంగ్రె స్ పార్టీకి హస్తం గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా మిత్రపక్షలైన సీపీఐ, సీపీఎం కలిసి కూటమిలో భాగంగా ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందని, ప్రజలు ఒక్కసారి ఆలోచించి కాం గ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లోకేష్, తాయన్న, ఉలిగయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పత్తికొండ: జగనన్నతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఎ మ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎమ్మెల్సీ ఇసాక్‌లు తెలి పారు. మంగళవారం షాదిఖానలో ముస్లిం మైనా రిటీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మైనారి టీల ద్రోహి చంద్రబాబు అని, బాబు హయాంలో మైనార్టీల అభివృద్ధి గు రించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ముస్లింలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. పత్తికొండ ఎమ్మెల్యేగా తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వక్ఫు బోర్డ్ డైరెక్టర్ టి.ఎండి. హుస్సేన్ అధ్యక్షతన జరి గిన ఈసమావేశంలో ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగ రత్నమ్మ,ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఇలియాస్‌భాష, మండల కో - ఆప్షన్ సభ్యులు కారుమంచి నజీర్, ముస్లిం నాయకులు కరవాల హుస్సే న్, షరీఫ్, ఇమ్రాన్, లాల్ బాషా, పాల భాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయం..ఇబ్బందులు పడ్డ ప్రజలు

విశాలాంధ్ర-హెూళగుంద : మండలంలో ఎండల దాటికి ప్రజలు తట్టు కోలేక ఫ్యాన్లు, ఎ యిర్ కూలర్లు, ఏర్ కండిషన్లను ఆశ్ర యించి సేద తీరు తున్న తరుణంలో 33/11 కె.వి విద్యు త్‌సబ్‌స్టేషన్‌లో అం త రాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజ లు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యుత్తు సరఫర లేక పిల్లలు వృద్ధులు ప్రజలు నానా అవస్థలు పడ్డారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయం వల్ల ప్రజలు బేజారవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుందనీ అలాగే నూతన గృహప్రవేశాలు ఇతర శు భకార్యక్రమాలు జరుగుతున్నాయనీ విద్యుత్ సరఫర సక్రమంగా లేక అవస్థలు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఎలాంటి గాలివానలు లేక పోయినా విద్యుత్ సమస్య ఏర్పడుతుందని ప్రజలు అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరా సక్రమంగా అందేలా చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఏఈ ఓబులమ్మ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏర్పడిన తాంత్రిక సమస్యను ప్రొటెక్షన్ లైన్మెన్లు భీమా, హరి పరిష్కరించారు ఓబులమ్మ మాట్లాడుతూ ప్రజలు విద్యుత్తును పొదుపుగా వాడాలని వేడికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పగిలిపోతున్నాయన్నారు మండలంలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

తల్లి గెలుపుకు తనయుడు ప్రచారం

విశాలాంధ్ర- వెల్దుర్తి: తల్లి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి తనయుడు రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారంలో ముందుకు ముందుకు సాతు న్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎస్.పెరేముల, సుదేపల్లె, ఎల్.కొట్టాల ఇం టింటి ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అదే విధంగా పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి అమ్మను ఫ్యాన్ గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు.

సప్లిమెంటరీకి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్‌కుమార్ ఆదేశాల మేరకు విశ్వ వి ద్యాలయ పరిధిలోని బీఈడీ 2014 ,అంతకుముందు చదివి ఫెయిల్ అయిన అభ్యర్థులకు మరోఅవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో స్పెషల్ సప్ల మెంటరీ పరీక్షలు నిర్వహించేందుకుఅభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు పరీక్షల నిర్వహణ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 నుంచి కళాశాల ప్రిన్సిపల్ ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చని పరీక్షల నిర్వహణాధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యార్థులు వారి కళాశాల ప్రిన్సిపాల్‌ని కలవాలని వారు సూచించారు.

రాయలసీమ యూనివర్సిటీలో కాంపిటీషన్ సెల్ ఏర్పాటు చేయాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కర్నూలు : రాయలసీమ యూని వర్సిటీ లో కాంపిటీషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ ఎఫ్ రాయలసీమ యూనివర్సిటీ సమితి ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఉపకులపతి సుధీర్ ప్రేమ్ కుమార్‌కి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న యూనివర్సిటీ కార్యదర్శి జి.ధనలక్ష్మిలు మాట్లాడుతూ రాయలసీమ యూనివ ర్సిటీలో చాలామంది విద్యార్థులు తమ విద్యని అభ్య సిస్తూ పోటీ పరీక్షల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని అటువంటి పరీక్షల కోసం బయట ప్రాంతాల్లో కోచిం గ్ తీసుకునేటువంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారని ఇటువంటి పరిస్థితులలో రాయలసీమ యూనివర్సిటీ లోనే కాంపిటీషన్ సెల్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకాంపిటీషన్ సెల్ వల్ల చాలా మంది విద్యార్థులు వారి యొక్క పోటీ పరీక్షలకు తగి న రీతిలోన ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉందని దీంతో వందల మంది విద్యార్థులు బాగుపడతారని వారన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూని వ ర్సిటిలో కూడా విద్యార్థులకు పోటీ పరీక్షలు ఎదుర్కొనే విధంగా యూని వర్సిటీలోనే కాంపిటీషన్‌సెల్‌ను ఏర్పా టు చేసి విద్యార్థుల కు యూనివర్సిటీ ప్రో త్సాహకాన్ని అందిస్తూ ఉన్నాయ ని అదేవిధం గావిద్యార్థులకు కాంపిటీ షన్ సెల్ తో పాటు స్పెషల్ టెస్టులు కూడా నిర్వహిస్తా ఉన్నాయని అదే విధంగా రాయలసీమ యూనివర్సిటీ లో కూడా కాంపిటీషన్ సేల్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుదు అశోక్,ఏఐఎస్ఎఫ్ నాయకురాలు శ్రావణి, మహబూబ్‌బాష,సూరి, శ్రీనులు పాల్గొన్నారు.

బైలుప్పులలో చీనితోటలో అగ్ని ప్రమాదం-రూ.4లక్షల నష్టం

విశాలాంధ్ర -గోనెగండ్ల: గోనెగండ్ల మండల పరిధిలోని బైలుప్పుల గ్రామం లో మాదవ రెడ్డి అనే రైతు 2ఎకరల్లో చీనీ పంట సాగుచేశాడు.చీనీ పంట తోట చేతికి వచ్చింది.మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని దుండగులు బీడీ తాగి పారేసిపోయారు.ప్రమాదశాత్తు చీనీపంట తోట అగ్ని ప్రమాదం కావడంతో చేతికి వచ్చినపంట బూడిద పాలుయింది. దాదాపు 30సెంట్లు అంతా పంట కాలిపో యింది. అగ్నిప్రమాదంతో చీని పంట తోట దాదావు 4 లక్షలు వాటిల్లింది. అగ్ని మాపకం వచ్చి మంటలను ఆర్పింది అప్పుడు మంటలు అదుపులోకి రావడం అగ్ని మాపకం ద్వారా ఆర్పడం జరిగింది.కావునా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన చీనీ పంట రైతును నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అనం తరం ఉద్యాన శాఖ అధికారులు వచ్చి చీనీ వంట తోట ఎంతవరకు కాలింది.ఎంత నష్టం వాటిల్లింది అని చీనీ వంట పోలాన్ని పరిశీలించి దాదావు 4లక్షలు వాటిల్లినట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.చీనీ పంట తోట అగ్నిప్రమాదం జరిగినట్లు ఉన్నాతా ఆధికారులు దృష్టి కి తీసుకొని వెళ్తాము అని తెలిపారు.

చీనీపంట రైతు మాధవరెడ్డి: బైలుప్పుల గ్రామానికి చెందిన మాధవరెడ్డి రైతు మాట్లాడుతూ నేను 2ఎకరల్లో చీనీ పంట సాగుచేశాను.గుర్తుతెలియని దుండగులు బీడీ తాగి పారివేయడంతో చీనీ పంట అగ్ని మంటలు కావడంతో చీనీ పంట తోట కాలిపోయింది.దింతో 4లక్షలు వాటిల్లింది అని రైతు మాధవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.నష్టపోయన రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ అభ్యర్థి విరుపాక్షి

విశాలాంధ్ర-చిప్పగిరి:ఆలూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి, వైసీపీ నాయకులు, కార్య కర్తలు మధ్య అట్టహాసంగా మంగళవారం నామి నే షన్‌ను దాఖలు చేశారు. ఆలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల నలమూలల నుండి నియోజక వర్గ కేంద్రమైన ఆలూరు కు భారీగా తరలి రావడం జరిగింది. హత్తిబెలగల్ బస్టాండ్ నుండి ఆలూరు లో నే సాయిబాబా దేవాలయం వరకు వైసీపీ కార్యకర్తల మధ్య బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నామినేషన్ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంటు వైసీపీ అభ్యర్థి బివై రామయ్య, నియోజకవర్గ వైసీపీ అబ్జర్వర్ సురేందర్ రెడ్డి , నాయకులు శశికళ, వైకుంఠం మల్లికార్జున చౌదరి, ఆలూరు జడ్పీటీసీ సభ్యులు ఏరూరు శేఖర్ ,చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, కో-ఆప్షన్ మెంబర్ సర్వర్ ఖాన్‌లు ఆలూరు తహశీల్దార్ కార్యాలయము నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాము నాయక్ కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు.

పనికి హాజరు కాని వారికి వేతనాల డబ్బులంటూ ఉపాధి కూలీలు ఆందోళన

విశాలాంధ్ర-హెూళగుంద :మండలంలోని ముద్ద టమాగిలో జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీ పనులకు వెళితే డబ్బులు అందడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ బంధు వులు, కుటుంబ సభ్యులు ఇంట్లో ఉన్న పొలం పనులకు వెళ్లిన వారి ఖాతాలకు కూలీ డబ్బులు అందాయ అంటూ ఉపాధి కూలీలు అనిత, భాగ్య మ్మ, పార్వతి, గాదిలింగమ్మ, కురువ లక్ష్మి, లక్ష్మి, వరలక్ష్మి, శేషమ్మ, నాగమ్మ, వెంక టేష్, ముల్లా రసూల్, రఘు, పోతురాజు, ఎల్లప్ప, బసప్ప తో పాటు మండల రైతు సంఘం అధ్యక్షుడు లింగంపల్లి వెంకటేష్ మంగళవారం ఉపాధి కూలీ కార్యాల యం ముందు ఆందోళన చేశారు. ఉపాధి కూలీలు అనిత, భాగ్యమ్మలు మాట్లా డుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని ఉత్తనూరు సమీపంలో ఫారం ఫండ్ తవ్వే పనిలో కూలీ పనులు చేస్తున్నామని ఆరు రోజులు కష్టపడి పని చేస్తే కేవలం రెండు రోజుల కూలి వేతనాలు ఖాతాలో జమ అయ్యాయని మిగిలిన నాలుగు రోజులు వేతనాలు అందలేదని ఆరోపించారు. ఉదయం 6 గంటలకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేస్తున్నామని ఊరి నుండే మంచి నీటిని మో సుకో వెళు తున్నామని ఎలాంటి టెంటులు, మంచినీరు ,మజ్జిగలు, పంపిణీ చేయకుండా ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యంగా ఉన్నారని వాపోయారు. కష్టపడి పని చేసిన వారికి రెండురోజులు వేతనాలు జమఅయ్యాయని పను లకు హాజరుకాని వారికి ఆరు రోజుల వేతనాలు జమ అయ్యా యన్నారు. ఇదెక్కడి న్యాయమని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోపోండి ఎక్కడికెళ్లినా రావద్దకి రావాల్సిందేనంటూ ఏమీ కాదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు.వర్షాలు లేక ఉపాధి పనులకు వెళితే సక్రమంగా వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పని వద్దకు రాకుండా బినామీలతో ఫోటోలు తీయించడం మాస్టర్ రోల్ వేయడం ఇతర పనులు చేస్తున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు .కూలి పనులకు హాజరైనప్పుడు మాత్రమే ఫోటోలు తీసి తర్వాత ఫోటోలు తీయకపోవడంతోనే అన్యాయం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలవేతనాలు వెంటనే మంజూరుచేసి, అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తూ ఉపాధి పనులకు వెళ్లకుండా 50మంది కూలీలు కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఎంపీ డీవో ఆజాద్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి వచ్చి అవకతవకలపై విచారించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని ఎంపీడీఓ హామీ ఇచ్చారు.

ప్రశాంత వాతావరణ ఎన్నికలకు అందరూ సహకరించాలి

విశాలాంధ్ర- సి.బెళగల్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీజీ కృష్ణకాంత్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన పోలకల్ గ్రామం, గొల్లల దొడ్డి గ్రామాలను జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి ప్రశాంత ఎన్నికలే లక్ష్యమని ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ సమస్యా త్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ భద్రత ఏర్పాట్లు సమీక్షించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా మరియు నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆయన పోలీసులకు సూచించారు. అలాగే పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్ పి కృష్ణ కాంత్ తోపాటు స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, సి.బెళగల్ ఎస్సై ఎం తిమ్మారెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్ యాదవ్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-ఆదోని : ఆదోని అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్ యా దవ్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ నాయకుడు లక్ష్మిరెడ్డి, సిపిఎం నాయకులు వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు దేవిశెట్టి ప్రకాష్ లతో కలిసి నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం ఆ దోని కాంగ్రెస్‌అభ్యర్థి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఇండియా కూటమి లో భాగంగా బీసీ వర్గానికి చెందిన నాకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి వేయించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని రాష్ట్రానికి పదేళ్లపాటు ప్రత్యేక హెూదాతో పాటు, రూ.2 లక్షలు రైతు రుణమాఫీ, ప్రతి పేదింటికి ఏడాదికి లక్ష రూపాయలు సహాయం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. దేశ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని కులమతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపి లాంటి మతసత్వ పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నాన్‌లోకల్ వ్యక్తి అయిన బిజెపి అభ్యర్థిని ఆదోని నుండి తరిమి వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు.ఈఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.నేడు రెండో సెట్ ను వామపక్షాలు సీపీఐ ,సిపిఎం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య నామినేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు.

నామినేషన్ ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనలో ఒకడినై కర్నూలు నియోజ కవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏఎండి ఇంతియా జ్ అనేనేను బుధవారం ఉదయం 9 గంటలకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ ర్యాలీకి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కర్నూలు నియోజక వర్గ ప్రజలంతా తరలి వచ్చి విజయవంతం చేసి నన్ను ఆశీర్వదించాలన్నారు.

13వ వార్డులో ఎం.ఏ.రషీద్ ఆధ్వర్యంలో ప్రచారం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్ర పా ణి రెడ్డికి నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానం ద రెడ్డికి తమ మద్దతు తెలియజేయాలని మంగళవారం 13వ వార్డు పరిధిలోని ఆత్మకూరు మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఎం.ఏ.రషీద్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ప్రారంభించారు. వీరి వెంట వైసీపీ నాయ కులు మోమిన్ వహీద్, కుదూస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి అమ్మఒడి పథకం

విశాలాంధ్ర-కౌతాళంరూరల్: పాఠశాలలో చదివే ప్రతి విద్యా ర్థికి అమ్మఒడి వర్తించేలా చర్య లు తీసుకుంటామని తెలుగు దేశం పార్టీ తెలుగు యువత నాయకులు సురేష్, రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని కుంటున్న హాల్ గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే అమలు చేసే పథకాల గురించి ప్రతి కుటుంబానికి వివరించారు. పించన్ దారులకు ప్రతినెల రూ.4వేలు, మెగా డీఎస్సీ వెంటనే అమలు చేస్తామని తమ నాయకుడు చంద్రబాబు నాయుడు అన్ని ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నారని ప్రజలకు వివరిం చారు. ఒక అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, సిద్ధప్ప, ఎరిగేరి రామలింగ, ఈడిగ హనుమంతు, డాక్టర్ రవి, స్థానిక నాయకులు మారిన్న, సిద్ధన గౌడ్, మాణిక్ భాష, రఫీ, ఆలం, హాజీ భాష తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి

విశాలాంధ్ర-హెూళగుంద : ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బి వీరభద్ర గౌడ,కర్నూలు పా ర్లమెంటరీ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు విజ యానికి కృషి చే స్తామని సీనియర్ టీడీపీ నాయకు డు గాలి వీరభద్ర గౌడ అన్నారు. వీరభద్రగౌడ నివాసంలో మంగళవారం సిహెచ్ వెంక టేష్, సీతయ్య, మూలింటి మారెప్ప, కరిగి హనుమంత, రఘుపతి మారేష్,జొండే రాముడు, కేసరి రాముడు తోపాటు 40 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు సీనియర్ టీడీపీ నాయకుడు గాలి వీరభద్ర గౌడ మాట్లాడుతూ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపట్టిన ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజల విసిగిపోయారని జగన్ ప్రభుత్వాన్ని ఓడించడానికి టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో సైనికుల వలె కష్టపడాలని కోరారు ఎమ్మెల్యేగా వీరభద్ర గౌడను గెలి పించుకుంటే తాలుకా అభివృద్ధితోపాటు మండలాభివృద్ధి జరుగుతుం దని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని రైతుబిడ్డగా పారి శ్రామికవేత్తగా ఎన్నో సేవలు చేసిన కుటుంబం అని కొనియాడారు. వీరభద్ర గౌడ తండ్రి దివంగత ముద్ద బసవన్నగౌడ, సోదరుడు దివం గత కుమార గౌడ టీడీపీ పార్టీ అభివృద్ధికి అభ్యర్థుల విజయానికి దేవర గట్టు అభివృద్ధికి కృషి చేశారని స్పష్టం చేశారు వీరభద్ర గౌడ్ ను టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ నాయకులు తిక్క స్వామి, రామ కొరివి సాయి భేష్, సురేష్, చిన్న హట సూరన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24, ఏప్రిల్ 2024

సామాన్య ప్రజలపై భారాలు..కార్పొరేట్లకు భాగాలు పంపిణీ

విశాలాంధ్ర-కల్లూరు: నగర అభివృద్ధి సిపిఎం గెలుపుతోనే సాధ్యమని పాణ్యం నియోజకవర్గం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయి అన్నారు. మంగళవారం షరీన్ నగర్, గట్టయ్యనగర్, పార్వతినగర్ లో కాంగ్రెస్, సీపీఐ బలపరిచిన పాణ్యం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధి గత పదిహేను ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆవేదనను వ్యక్తం చేశారు. నగర ప్రజలకు కనీసం తాగునీరు అందించలేని ఈ అసమర్థ పాలకులను ఓడించాలన్నారు. నిత్యం ప్రజల అభివృద్ధిని కాంక్షించే సిపిఎంను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలను చిత్తుగా ఓడించాలని కోరారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. సామాన్య ప్రజల పై భారాలు వేసి కార్పొరేట్లకు భాగాలు పంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఎం పెద్ద ఎత్తున పోరాడుతుందని గుర్తు చేశారు. ఇంటిపన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను, ఆఖరికి చెత్త పన్నును వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యాలు, దోపిడీలు చేసే నాయకులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు చరమ గీతం పాడండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు :మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో చరమ గీతం పాడాలని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండలంలోని హులికన్వి, చిన్నతుంబళం, బసలదొడ్డి గ్రామాలలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రజలు టీడీపీ రోడ్ షోకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గానికి 15 ఏళ్లు ఎమ్మెల్యే పని చేసిన బాలనాగిరెడ్డి ఏ ఒక్క శాశ్వత పని చేయలేదని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కేవలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విభజించుకొని దోచుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం, భూ దందాలతో కోట్లకు పడగలెత్తారని విరుచుకుపడ్డారు. పెద్దకడుబూరు మండలంలోని పులికనుమ, రాయల చెరువులను చేపల

చెరువులుగా మార్చారని విమర్శించారు. ఎమ్మెల్యే దోపిడీకి, వైసీపీ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి సీఎం గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ఓటర్లు అధికంగా ఉండడంతో టీడీపీ అధినేత చంద్రబాబు బీసీలకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, బీసీలందరూ ఐక్యమై మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డికి, ఎంపీగా కురువ నాగరాజుకు రెండు సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, జిల్లా నాయకులు విజయ్ కుమార్, టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, హులికన్వి సత్యన్న, నాగరాజు, తిమ్మప్ప, నల్లారెడ్డి, రామాంజనేయులు, చిన్నతుంబళం వీరేష్ గౌడ్, హనుమంతు, నరశింహులు, చంద్ర, శివ, ఈరన్న, వీరభద్ర, బసలదొడ్డి రాజశేఖర్, నరసన్న, సుధాకర్, రామన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టండి

విశాలాంధ్ర -అవుకు: ప్రజా సంక్షేమం కోసం పాటుపడు తున్న ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అన్నారు. అవుకు పట్టణంలోని మండపం వీధి, చాకలి పేట ప్రాంతాలలో పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైసిపి నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చల్లా విగ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచార నిర్వహించారు.ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలని అన్నారు. ఐదేళ్లకాలంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని, బనగానపల్లి శాసనసభ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, చల్లా అభిమానులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వేసవి సెలవులు

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్: ఈనెల 24 బుధవారం (నేటి నుండి) జూన్ 11 (మంగళవారం) వరకుజిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల ల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమేమనగా ఈ విద్యా సంవత్సరం 23.04.2024 తేదీ చివరి పని దినంగా పనిచేయడం జరిగింది. అన్ని యాజమాన్య పాఠశాలలకు 24.04.2024 నుండి 11.06.2024 వరకు వేసవి సెలవులు ప్రకటించడం అయినది. డీఈవో కే సామ్యూల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు తదుపరి విద్యాసంవత్సరం జూన్ 12వ తేదీన పునః ప్రారంభమవుతుంది. వేసవిలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగ చేసుకోవడానికి సెలవుల్లో సరదాగా అనేటటువంటి మెటీరియల్ విద్యార్థులకు వాట్సప్ ద్వారా వారు పంపించడం జరిగింది. కావున ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులకు చేరవేసి వాట్సప్ గ్రూపుల ద్వారా వారిని పర్యవేక్షించవలసిందిగా తెలియజేయడమైనది. ఉప విద్యాశాఖ అధికారులు మరియు మండల విద్యాశాఖ అధికారులు తన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రామాలలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ హనుమంతు నాయక్ హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలైన %ం%.లింగందిన్నే మరియు చిన్నకందుకూరులో ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు కలిసి బిఎస్ఎఫ్ సిబ్బంది, ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసుకునే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

నందికొట్కూరులో తెదేపా జెండా ఎగరవేస్తాం.. గిత్త

విశాలాంధ్ర- మిడుతూరు : రెండు దశాబ్దాలుగా నందికొట్కూరు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరలేదని ఈ ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరవేసి చరిత్ర తిరగరాస్తామని నందికొట్కూరు తెలుగుదేశంపార్టీ అభ్యర్థి గిత్త జయసూర్య ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండల పరిధిలోని తలముడిపి గ్రామంలో,బాబు సూపర్ 6 డోర్ టు డోర్ ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు వంగాల శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, బాబు సూపర్ 6 పథకాలను వివరించి మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రరెడ్డి, మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి,రోళ్ళపాడు రామస్వామిరెడ్డి, గుండం సర్వోత్తమ్‌రెడ్డి, సుధాకర్, రాముడు, మాంద్ర పురుషోత్తం రెడ్డి, బాలనాగిరెడ్డి, రమణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, దస్తగిరి, సామన్న, ఇబ్రహీం, పకీరమ్మద్, కాసింసావ్, మారన్న, నాగేంద్ర, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శిల్పానగర్ , బొంతలవీధి నుంచి భారీగా టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని ఇంటింకి సాగనంపుదామని, నంద్యాల శిల్పా కుటుంబ రాజకీయ పాలన నుంచి ప్రజలను కాపాడుకోవాలని టిడిపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు శిల్పానగర్ , బొంతలవీధికి చెందిన హుస్సేన్ భాష, గఫూర్ చాంద్ బాష, అజీమ్, గౌస్, బోల్లెద్దుల రవి, రఫీలతోపాటు 200 కుటుంబాలు 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కరిముల్లా ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టీడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తి కోరుకుంటున్నారన్నారు. ఒక్కచాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అన్నిరకాలుగా రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. మళ్లీ వైసీపీకి అవకాశం ఇస్తే జగన్ రాష్ట్రాన్ని, స్థానిక శిల్పా కుటుంబం ఇక్కడ నంద్యాలను అమ్మడం ఖాయమన్నారు. మే 13న జరిగే ఎలక్షన్లలో నందాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

కోడుమూరు కోటపై వైసీపీ జెండా ఎగరవేస్తాం : డాక్టర్ ఆదిమూలపు సతీష్

విశాలాంధ్ర- కోడుమూరు: కోడుమూరు కంచుకోటపై వైసీపీజెండా ఎగరవేస్తామని ఆ పార్టీ కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు.మంగళవారం ఉదయం మండలంలోని వెంకటగిరి గ్రామంలో వైసిపి నాయకులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ముందుగా గ్రామానికి చేరుకున్న నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్ లకు గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.వెంకటగిరి గిద్దా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని అన్ని విధులలో కలియ తిరుగుతూ ఓటర్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.అలాగే కోడుమూరు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి డాక్టర్ స్టెల్లా సతీష్, కుమార్తె రీతు జాస్మిన్, కుమారుడు రితిక్ లు వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక 2,3,4వార్డులో జడ్పిటిసి రఘునాథరెడ్డి,మండల కన్వీనర్ రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. 2,3,4 వార్డులలోని ఎస్సీ కాలనీ,గొల్ల వీధి,మోమిన్ వీధి,బేపారం వీధి,తేరు బజార్ వీధి,పాత మాలవీధి తదితర కాలనీలలో వారంతా ఇంటింటికి తిరుగుతూ కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బివై రామయ్య,కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ లకు మద్దతిచ్చి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని మహిళలు, వృద్ధులను అభ్యర్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్టెల్లా సతీష్ మాట్లాడుతూ జగనన్న నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాలంటే,మళ్లీ రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిలను బలపరిచి, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి గ్రామ వైసిపి నాయకులు వెంకట శివుడు,తిమ్మారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,చిల్లబండ రాముడు, నాగేశ్వరరావు,డీలర్ మద్దిలేటి,డీలర్ రాముడు,మాజీ సర్పంచ్ ఎల్లప్ప, కురువ గిరి,డాక్టర్ గిడ్డయ్య,ఉప సర్పంచ్ మాధులు,వైసిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్,వైసిపి జిల్లా మైనారిటీ సెల్ విభాగం సెక్రటరీ సాజిద్ అలీ,వైసీపీ జిల్లా పబ్లిసిటీ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతకంటి మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసిలు లింగన్న,రాఘవేంద్ర,బోరెల్లి సోమన్న,వార్డు సభ్యులు విష్ణు, వీరన్న,ఆర్ పరమేష్,డీలర్ జగదీష్,శెట్టి శ్యామ్,సురేష్,షేక్షావలి,మక్బుల్ భాష తదితరులు పాల్గొన్నారు.

రమణీయం శ్రీలక్ష్మీ రంగనాధుడి రథోత్సవం

విశాలాంధ్ర -జుపాడుబంగ్లా: మండలంలోని తర్తూరు గ్రామంలో వెలసిన తర్తూరు శ్రీ లక్ష్మీ రంగనాథుని రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. శ్రీ లక్ష్మీ రంగనాథుని బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజు మంగళవారం స్వామివారి రథోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చెక్క బొమ్మ రూపంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువును ఆలయ ప్రధాన అర్చకు లు బంగారు తొడుగుతూ అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని రథంపై కొలువుంచారు. సాంప్రదాయ బద్ధంగా ఆయకట్టు దారులు కుమ్మరులు బోనం తీసుకురాగా రథం ముందు పూర్ణహంతి బలి ఇచ్చారు. ఆలయ ఈవో వెంకటరమణ స్వామివారి కి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ప్రారంభించారు. భక్తులు గోవింద నామాన్ని స్మరిస్తూ రథాన్ని ముందుకు లాగారు. రతశాల నుంచి 100 మీటర్ల దూరంలో లాగి తిరిగి రథశాల వద్దకు రతాన్ని చేర్చారు. శ్రీ మహావిష్ణువైన శ్రీ లక్ష్మీ రంగనాథున్ని రథాన్ని చూడడానికి రాయలసీమ తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వీరాధిమంది భక్తులు రతాన్ని వీక్షించి పరమశించి పోయారు. అనంతరం లక్ష్మీ రంగనాథునికి భక్తులు వారి పొలాల్లో పండించిన బియ్యం వేలు తదితర ధాన్యాలను సమర్పించారు. రైతులు పక్షాల బండ్లతో వచ్చి

నైవేద్యం సమర్పించారు. ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని రైతులు భక్తులు వేడుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి ఆలోచనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ ,ఆర్ ఐ ఓ రంగారెడ్డి ,గ్రామ సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.

రౌడీ,గుండా ఎమ్మెల్యే అవసరమా -కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి

విశాలాంధ్ర-ఆదోని రూరల్: వెనుకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మి 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా గెలిపించుకున్న సాయి ప్రసాద్ రెడ్డి అభివృద్ధి దేవుడు కెరక రౌడీఇజాన్ని,గుండాయిజాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఘనత ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి దక్కిందని శాసనసభకు బలపరిచిన కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పనితీరుపై ఘాటుగా విమర్శించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని కుప్పగల్లు,బల్లె కళ్ళు, పాడేగల్లు, జాలబంచి గ్రామాలలో ఎలక్షన్ క్యాంపెన్ నిర్వహించారు.ఆయా గ్రామాల టీడీపీ, బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు డప్పు డోళ్ళతో గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు చిరునవ్వుతో తిరుగుతూ మహిళలతో,వృద్ధులతో, వితంతువులతో ఎలక్షన్ క్యాంపెను నిర్వహిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ నాకు అక్రమ సంపదపై ఆశ లేదు నేను వృత్తిపరంగా వైద్యుడిని ఆ దేవుని దయతో నాకు నాలుగు రాష్ట్రాల్లో వైద్య హాస్పటల్స్ ఉన్నాయి, ప్రస్తుతం ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాదిరిగా గ్రామాల్లో విభజించు పాలించు అనే రీతిలో గొడవలు సృష్టించడం,దందాలు, దౌర్జన్యాలకు పాల్పడడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే పరిస్థితి ఇకమీదట ఉండ బోదని ముక్తకంఠంతో ప్రజలకు వివరించారు. ఆదోని పట్టణ కేంద్రంలో ప్లాట్లను కొనాలన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని,డబల్ రిజిస్ట్రేషన్లు భూ కబ్జాలో అధికమయ్యాయి అని ఇటువంటి ఎమ్మెల్యే అవసరమా అంటూ ప్రజలను కోరారు.ఆదోని నియోజకవర్గ ప్రజలు చాలా మంచి వ్యక్తులు,అమాయకులని చెప్పడానికి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు భరిస్తున్నారంటే వారి దయనీయ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. పట్టణంలో స్పిన్నింగ్ మిల్లులతో గతంలో వేలాదిమంది ఉపాధి పొందే వారిని రెండవ ముంబాయి గా పేరుగాంచిందని అటువంటి పట్టణాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పిన్నింగ్ మిల్లులు మూతపడటంతో

వేలాది మంది కార్మికులు రోడ్డున పడి అర్థాకలితో అలమటిస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో స్పిన్నింగ్ మిల్లులను కార్మికులకు పూర్వవైభం తీసుకురావడం ఖాయమని భరోసా ఇచ్చారు.22 రోజుల్లో కూటమి ఎమ్మెల్యేగా గెలవబోతున్నామని,సాయి ప్రసాద్ రెడ్డి లాంటి ఎమ్మెల్యే కు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయన్నారు.ఎవ్వరు కూడా భయపడవద్దు నా ఊపిరి ఉన్నంతవరకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,నియోజక మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్,టీడీపీ సీనియర్ నాయకులు దేవేంద్రప్ప,ఉమ్మి సలీం,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్ పై జాతీయ స్థాయి సెమినార్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్ల లో మంగళవారం వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ కె. వేణు గోపాల్ అధ్యక్షతన భౌతికశాస్త్ర అధ్యాపకులు ఎ.కె దాసు కన్వీనర్ గా " ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్ సస్టైయినబుల్ మెటీరియల్స్ అను అంశంపై జాతీయ స్థాయిసెమినార్ ను నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కార్యక్రమ మొదటి సంవత్సరం బి.జెడ్.సి విద్యార్థిని వి. నాగాంజలి శాస్త్రీయ నృత్య ప్రదర్శన తో ప్రారంభమైంది. అధ్యక్షోపన్యాసంలో పర్యావరణ కాలుష్యం పలు

విధాలు అయినా దీనిని కాపాడుకోవాలన్నా/ నివారించాలన్నా మనం చేయవలసిన పని మాత్రం ఒక్కటే అది మన వంతుగా ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటడమే అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణ దేవరాయ యూనివర్సిటీ డీన్ కాలేజ్ డెవలప్-మెంట్ కౌన్సిల్ భౌతికశాస్త్ర విభాగాధిపతి ఆచార్యులు కె. రామ గోపాల్ ప్రసంగిస్తూ గ్లోబల్ వార్మింగ్ మరియు క్లైమేట్ ఛేంజెస్ కి దోహదపడే కణాల గురించి వాతావరణ కాలుష్యానికి గల కారణాలను గురించి క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా మానవుల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని చేకూరుతుందని అంశాన్ని కూడా వివరించారు. అలాగే గుడ్ ఓజోన్ మరియు బ్యాడ్ ఓజోన్ల గురించి వివరిస్తూ ట్రోపోస్పియర్ లో 15% ఈ బ్యాడ్ ఓజోన్ ఫామ్ అవుతూ మనుషులకు, వ్యవసాయానికి ఏవిధంగా హానిచేస్తుందో కూలంకషం వివరించారు. అంతేకాకుండా బ్లాక్ కార్బన్ ఏరోజల్స్ గురించి వివరిస్తూ మేఘాలపై వాటి ప్రభావం వాతావరణంలో కలిగే మార్పులలో వాటి ప్రాముఖ్యతను తెలియచేశారు. తదుపరి ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బి .సి . జమాలయ్య మాట్లాడుతూ గ్లాస్ మెటీరియల్స్ తయారీ వాటి ఆవశ్యకతను తెలిపారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - వీరభద్ర గౌడ్

విశాలాంధ్ర- ఆస్పరి : కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోనే తంగరడోన, తురువగల్లు, తొగలగల్లు, దొడగొండ, కల్లపర్రి, యాటకల్లు, ఐనకలు, చోక్కనహళ్లి, శంకరబండ, చిరుమానుదొడ్డి, హాలిగేర గ్రామాలలో టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలోనే టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి లో ముందుకు వెళ్లాలంటే విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, తాను గెలిచిన మూడు నెలలలోపు త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి అధికారమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి నాగరాజుకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపైనా ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పరమారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, సర్పంచ్ ఆంజనయ్య, ఎంపీటీసీలు నరసప్ప, రహీంతుల్లా, మాజీ డైరెక్టర్ సుదర్శనం, బీసీ సంఘం నాయకులు ఉచీరప్ప యాదవ్, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, నాయకులు ముత్యాల రెడ్డి, నాగేంద్ర, ఈరన్న, రాజ్ కుమార్, మాబు తదితరులు పాల్గొన్నారు.

దుర్భిక్షంగా తయారైనా పట్టణ డ్రైనేజి వ్యవస్థ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని ఈద్గనగర్‌లో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో పల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి ప్రసంగిస్తూ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వ హయాంలో బనగానపల్లె పట్టణంలో కనీసం మురికి కాలువలలో చెత్తతీయక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజ్ కాలవలలో ఎక్కడచెత్త అక్కడ పేరుకుపోయి దుర్భిక్షంగా తయారయ్యింది.ఐదేళ్లుగా వైసీపీ నాయకుడికి మురికి కాలువలను శుభ్రపరచాలన్న సోయ కూడా లేదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో దగ్గరుండి మురికి కాలువలు శుభ్రపరిస్తే, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం మురికి కాలువలను పట్టించుకోవడం లేదని జగన్‌రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ మొత్తం నిర్ణయించుకుంది ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి ప్రజలే దించుతారు అని పేర్కొన్నారు.అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలు ఇంటింటికి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మండల టాపర్‌గా ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర - నందికొట్కూరు: పది తరగతి పరీక్ష ఫలితాలలో ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థి గుంపుల యశ్వంత్ 577 మార్కులతో పగిడ్యాల మండల టాపర్ గా నిలిచారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సృజన తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ప్రిన్సిపల్ సృజన పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పగిడ్యాల మండలంలో మొదటిస్థానం గుంపుల యశ్వంత్ సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరింత మెరుగైన విద్య అందించి విద్యార్థులను తీర్చిదిద్దడంలో మరింత కృషి చేస్తామన్నారు. అంతేగాక ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది యశ్వంత్ అభినందించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థిని ఆశీర్వదించారు. గుంపులు యశ్వంత్ ఏపీ మోడల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ సెలవు రోజుల్లో తల్లి తండ్రులకు వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూ కష్టపడి చదివి 577 మార్కులు సాధించి మండలానికి తలమానికంగా నిలిచిన గుంపుల యశ్వంత్ ను గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పుల్యాల నాగిరెడ్డి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు